క్లుప్తంగా

అల్మాస్‌గూడలో కంటివెలుగు శిబిరం

బడంగ్‌పేట్: కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలోని 26వ డివిజన్ తిరుమల్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ రామిడి కవితతో కలిసి మేయర్ ప్రారంభించారు. శిబిరంలో ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకర్గ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, యాదయ్యగౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న లార్డ్స్ వార్షికోత్సవం



వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్లు, స్కూల్ యాజమాన్యం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్ లార్డ్స్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలను సోమవారం స్థానిక వైఏఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ జెనిగె భారతమ్మ, లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరు సాంబశివ, పలు బ్రాంచీల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, పేరెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పోలెపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో ఉచితంగా పశువులకు చికిత్సలు నిర్వహించి అవసరమైన మందులు అందిస్తామని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వైద్యశిబిరానికి స్పందన

కల్వకుర్తి/కడ్తాల్: మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ సోమవారం ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో 336 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సరేందర్, పర్వతాలు, తలకొండపల్లి సర్పంచ్ లలితా జ్యోతయ్య, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్‌యాదవ్, నాయకులు తిరుపతిరెడ్డి, సుధాకర్, శ్రీకాంత్, నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

యాచారం: మంతన్‌గౌరెల్లి గ్రామంలో వడగళ్లు కురి సి నిరాశ్రాయులుగా మారిన పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు కొర్ర అరవింద్ నాయక్, తావునాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వారు మాట్లాడుతూ... వడగళ్ల వల్ల గ్రామంలో 450 ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇంటికి రూ.9 వేలు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందని.. అలా కాకుండా ప్రస్తుతం తక్షణ సహాయం కింద ఇంటికో రూ.లక్ష ఇచ్చి, పక్కా ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నష్టపోయిన అన్ని రకాల పంటలకు ఎకరాకు రూ. 50 వేల చొప్పున పరిహారం అందజేయాలని కో రారు. సీపీఎం మండల కార్యవర్గ సభ్యుడు చందునాయక్, నాయకులు రమేష్, యాదయ్య, బిచ్చ, నర్సింహ, రవి, నర్సింగ్, పటాన్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తాం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యే యమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తున్నారని ఆయన వివరించారు. సెర్ప్, ఐకేపీ ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్ చేయడానికి ప్రభు త్వం అంగీకరించడంతో సెర్ప్, ఐకేపీ ఉద్యోగులు సోమవారం ఆమనగల్లు పట్టణంలోని జాతీయ ర హదారిపై సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను ఐకేపీ ఉద్యోగు లు ఘనంగా సత్కరించారు. అనంతరం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చిత్రపటాలకు క్షీరాభి షేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన విధంగా వివిధ వి భాగాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నవారిని ప్ర భుత్వ ఉద్యోగులుగా గుర్తించారని చెప్పారు. మండల ఐకేపీ ఏపీఎం రాజేశ్వరీ, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల సీసీలు రామచంద్రయ్య, కృష్ణ, మహేందర్, పోచయ్య, రామ య్య, దీప, ఆమనగల్లు మున్సిపాలిటీ టీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా..

- కిసాన్ మాన్‌ధన్ యోజన
- ప్రతి నెల రూ.3 వేల పింఛన్
- 18–40 ఏళ్లలోపు రైతులు అర్హులు
- ప్రతినెలా చెల్లించాల్సిన కిస్తు రూ.55 నుంచి 200
- అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేసిన అధికారులు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: వృద్ధాప్యంలో రైతులకు చేయూతనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ మాన్‌ధన్ యోజనకు శ్రీకారం చుట్టింది. సొంత భూమి కలిగిన సన్న, చిన్నకారు రైతులకు సామాజిక భద్రత కల్పించాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించింది. 60 ఏళ్లు దాటిన రైతులందరికీ స్థిరమైన ఆదాయం అందించేందుకు స్వచ్ఛంద కాంట్రిబ్యూషన్ పింఛను పథకాన్ని అమలు చేయనుంది. నెలవారీగా రూ.55 నుంచి రూ.200 వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఎంత సొమ్ము చెల్లిస్తే.. దానికి అంతే మొత్తాన్ని కేంద్రం జమ చేస్తుంది. పింఛను చెల్లింపునకు ఎల్ఐసీతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.

పథకానికి అర్హతలేంటి..?

ఐదెకరాల సొంత భూమి కలిగి 18–40 సంవత్సరాల లోపు వారే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకం కింద ఎకరానికి రూ.5 వేల చొప్పున రెండు విడతలుగా రూ.10 వేలు, కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఒక్కో రైతుకు ఏడాదికి రూ.6 వేల వంతున సాయం అందజేస్తున్నాయి.

మహేశ్వరం నియోజకవర్గంలోని అన్నదాతల వివరాలు

క్రసం.	మండలం	రైతులు
1.	మహేశ్వరం	13,108
2.	కందుకూరు	17, 385
3.	బాలాపూర్	1,762
మొత్తం రైతులు		32,255



నమోదు ఇలా..

అందుబాటులో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్సీ) లేదా పీఎం కిసాన్ నోడల్ అధికారి ద్వారా అర్హులు ఉచితంగా నమోదు చేసుకోవచ్చు. ఈ పథకం కింద నమోదు చేసుకోవడానికి ఎన్‌రోల్‌మెంట్ కమ్ ఆటో డెబిట్ మ్యాండెట్ ఫారంపై సంతకం చేయాలి. ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా, పట్టాదారు పాసు పుస్తకం, వ్యవసాయ భూమి యాజమాన్య పత్రాలు దరఖాస్తుతో జత పర్చాలి. వివరాలు నమోదు చేయగానే పీఎం కిసాన్ మాన్‌ధన్ కార్డును డౌన్‌లోడ్ చేసి రైతులకు ఇస్తారు. ఒక్కసారి ప్రీమియం చెల్లించడం ప్రారంభిస్తే 40 ఏళ్లు నిండే వరకు చెల్లించాల్సి ఉంటుంది. అనంతరం రైతులు 41 నుంచి 59 ఏళ్ల వరకు వేచి ఉండాలి. వారికి 60 ఏళ్లు వచ్చినప్పటి నుంచి నెలనెలా రూ.3 వేల చొప్పున పింఛన్ చెల్లిస్తారు. పింఛను పొందుతున్న సమయంలో రైతు మరణిస్తే నామినీకి నెలకు రూ.1500 పంపిణీ చేస్తారు.

రైతులకు ఉపయోగం



పీఎం కిసాన్ మాన్‌ధన్ యోజన సన్న, చిన్నకారు రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పథకం గురించి సరైన అవగాహన లేక చాలా మంది నమోదుకు దూరంగా ఉన్నారు. పేదలకు వృద్ధాప్యంలో ఇది ఎంతో ఉపయోగపడనుంది. నెలకు రూ.3 వేలు పింఛను అందే ఈ పథకం గురించి వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలి.

– కొత్తగూడెం సోమయ్య, రైతు, పెంద్యాల

అవగాహన కల్పిస్తాం



పీఎం కిసాన్ మాన్‌ధన్ యోజన గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. మండల వ్యవసాయాధికారులు, విస్తరణ అధికారుల ద్వారా రైతు వేదికల్లో అవగాహన కల్పించి, దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నాం. రైతు వయస్సు ఆధారంగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి వర్తిస్తున్న మార్గదర్శకాలు మాన్‌ధన్ యోజనకు వర్తిస్తాయి. పూర్తి వివరాలకు మండల ఏఓ, ఏఈఓలను సంప్రదించాలి.

– సుజాత, ఏడీఏ, మహేశ్వరం

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ మహరాజ్



బడంగ్‌పేట్: తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

బడంగ్‌పేట్: టీఎస్‌పీఎస్సీ ప్రశ్న పత్రం లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించడం తోపాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిటీని వెంటనే రద్దు చేయాలని బీఎస్పీ నాయకులు సోమవారం బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మహరాజ్ మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులతో ఆటలాడుతోందని ధ్వజమెత్తారు. మంత్రులు కేటీఆర్, సబితారెడ్డి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను వెంటనే రద్దు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని, ఉద్యోగ నోటిఫికేషన్‌ను తిరిగి వేయాలని డిమాండ్ చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పార్టీ బాలాపూర్ మండల అధ్యక్షుడు దాసరి కిరణ్, మహిళా కన్వీనర్ ఇందుమతి, మండల కన్వీనర్ లక్ష్మీదాస్, బూత్ అధ్యక్షురాలు మైలారం లలిత తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్, సభ్యులను తొలగించాలి

మహేశ్వరం: గత ఆరు నెలల నుంచి టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన 12 రకాల పరీక్షలను రద్దుచేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందుగుల సత్యనారాయణ డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ గ్రూప్–1 పరీక్ష పత్రం లీక్ కావడంతో నష్టపోయిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని సోమవారం మండల తహసీల్దార్ మహమూద్ అలీకి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రస్తుత చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కమిటీ సభ్యులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కొత్త చైర్మన్, కమి టీ సభ్యులను నియమించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రయమంలో బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నర్సింహ, మండల బీఎస్పీ అధ్యక్షు డు రాజశేఖర్ నాయకులు పవన్, అరుణ్ పలువురు పాల్గొన్నారు.

కాటికాపరుల సమస్యలు పరిష్కరించండి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

కందుకూరు: కాటికాపరుల వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మాల, బ్యాగరి, కాటి కాపరుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ వెంకట్రాములుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె సత్తయ్య మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో అన్ని కులాలకు కలిపి శ్మశానవాటిక నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించాలన్నారు. శ్మశానవాటికల చుట్టూ ప్రహరీ నిర్మించి, అందులో స్నాన వాటికలు, మరుగుదొడ్లు, విద్యుత్, నీటి సరఫరా కల్పించాలని, పనిముట్లు అందించాలని కోరారు. కుల వృత్తి భృతి కింద రూ. 3వేలు అందించాలన్నారు. కుల వృత్తి చేస్తున్న వారు మరణిస్తే బీమా కింద వారి కుటుంబానికి రూ. 10లక్షలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జి.దేవేందర్, జి.శేఖర్, జి.ప్రభాకర్, జి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనతో సృజనాత్మకత



విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

మీర్‌పేట: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. మీర్‌పేట కార్పొరేషన్ ఆర్ఎన్ రెడ్డి నగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సోమవారం వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన హైడ్రాలిక్ ఫ్లైఓవర్, స్మార్ట్‌సిటీ, గణిత శాస్త్రం, భారత భౌగోళిక స్వరూపాలకు సంబంధించిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు వేదాలు, పురాణాలు, ఇతిహాసాల వంటి ప్రదర్శనలు రూపొందించడం హర్షణీయమని అన్నారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులను రాణించేలా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి

మంత్రి సబితారెడ్డి



బడంగ్‌పేట్: మంత్రి సబితారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న కార్పొరేటర్లు, నాయకులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ నుంచి మారుతీనగర్ వయా బడంగ్‌పేటలోని కొత్త మున్సిపల్ కార్యాలయం వరకు ఉన్న ప్రధాన రోడ్డును అభివృద్ధి చేసేందుకు రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయి. నిధుల మంజూరుకు చొరవ తీసుకున్న మంత్రి సబితారెడ్డిని బీఆర్ఎస్ నేతలు సోమవారం కలిసి ఘనంగా సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, స్వప్న, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సంతోష్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్, శ్రీపాల్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

కందుకూరు: నిరుపేదల పాలిట ఆపన్న హస్తంగా సీఎం సహాయనిధి మారిందని మంత్రి సబితారెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేటకు చెందిన గండు చిన్న రాంచంద్రయ్యకు రూ.60 వేలు, కొమ్మగోని సువర్ణకు రూ.42 వేలు, పల్సనీలకు రూ.60 వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ నుంచి నిధులు మంజూరయ్యాయి. కాగా సోమవారం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా తన శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జ్యోతిచంద్రశేఖర్, ఎంపీటీసీ కాకి రాములుముదిరా జ్, మాజీ ఎంపీటీసీ ఇ.సత్తయ్య, నాయకులు సు దాకర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, కాకి పెద్ద నర్సింహ, కాకి ర వీందర్, రూప్లానాయక్, జక్కుల నర్సింహ, నంది గామ చంద్రశేఖర్, వెంకటయ్య, కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అల్మాస్‌గూడ 3వ డివిజన్‌లో..

బడంగ్‌పేట: కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ 3వ డివిజన్‌లో నివాసం ఉంటున్న జంగయ్యగౌడ్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితులు స్థానిక నాయకుల సహకారంతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. మంత్రి సబితారెడ్డి కృషితో బాధితుడికి రూ.60 వేలు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరయ్యాయి. సోమవారం చెక్కును బాధితుడికి మంత్రి అందజేశారు

బీజేపీకి రాజకీయ సమాధి కడతాం

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గ్యార సురేష్



సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేతలు

బడంగ్‌పేట్: మాదిగలను మోసం చేసిన బీజేపీకి.. వచ్చే ఎన్నికల్లో రాజకీయ సమాధి కడతామని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ సురేష్, జిల్లా మాజీ అధికార ప్రతినిధి బొర్ర రవి హెచ్చరించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న మాదిగ సంగ్రామయాత్ర ప్రారంభం కోసం బాలాపూర్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మాదిగ ఉపకులాలకు బీజేపీ చేసిన మోసాన్ని మాదిగ ప్రజలకు తెలియజేయడం కోసమే ఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇన్నేళ్లు కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని, వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఏబీసీడీ వర్గీకరణ చేయకపోతే బీజేపీకి రాజకీయ సమాధి తప్పదన్నారు. తగిన గుణపాఠం చేబుతామన్నారు. ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల ఇన్‌చార్జి శ్రీనివాస్, నవీన్‌కుమార్, ఉపేంద్ర, కృష్ణయ్య, వెంకటేశ్, రాము, శ్రీశైలం, ఆనంద్, శివకుమార్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఆర్వో ప్లాంట్ వితరణ

ఎల్‌బీనగర్: తన పుట్టిన రోజు సందర్భంగా బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో సాహెబ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను సామాజిక కార్యకర్త వింజమూరి శ్రవణ్‌కుమార్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో సుమారు రూ. 1.50 లక్షల వ్యయంతో ఆర్వో మినరల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించామన్నారు. కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ... పుట్టిన రోజున ఆర్వో మినరల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంపై శ్రవణ్‌కుమార్‌రెడ్డిని అభినందించారు. తాను కూడా త్వరలో హైస్కూల్ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు అందించేందుకు మరో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లపు రాము, త్రినేత్ర హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సుమన్‌గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలారాణి, రాధాకృష్ణ, రాజిరెడ్డి, జగన్‌మోహన్, రఘురాం, నర్సింహారెడ్డి, సంతోష్‌రెడ్డి, శంకరయ్య, సందీప్‌రెడ్డి, కుర్మారావు, శ్రీధర్‌రావు, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం

ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

తలకొండపల్లి: అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు ఐక్యతా ఫౌండేషన్ చేయూతనందిస్తుందని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బల్సులపల్లి తండా గ్రామ పంచాయతీలోని రాశితండాలో ఇటీవల కురిసిన వర్షానికి తండాకు చెందిన ఇస్లావత్తు గోపాల్‌నాయక్ మొక్కజొన్న పంట తీవ్రంగా దెబ్బతింది రాఘవేందర్‌రెడ్డి సోమవారం తండాలో దెబ్బతిన్న పంటలను పరిశీలించాడు. తక్షణ సహాయంగా రూ.10,000 గోపాల్‌నాయక్‌కు అందజేశాడు. రైతులు అధైర్య పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్, నరేందర్‌గౌడ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అధిక పన్నులపై ప్రజాఉద్యమం తప్పదు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి



మీర్‌పేట: అధిక పన్నులపై నిరసన తెలుపుతున్న నర్సింహారెడ్డి, నాయకులు

మీర్‌పేట: మంత్రి ఆదేశించినా అధికారులు అధిక పన్నులు వసూలు చేయడమేంటని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ పరిధిలో అధిక ఇంటి పన్నులు, నల్లా బిల్లుల రావటంపై సోమవారం లెనిన్‌నగర్ ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నర్సింహారెడ్డి ఇంటింటికి ప్రచారం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్లలో అధిక పన్నులు, నల్లా బిల్లులు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ తరపున కొన్ని నెలలుగా ధర్నాలు, నిరసన కార్యక్రామాలు చేపడుతున్నామని తెలిపారు. దీనికి విద్యాశాఖా మంత్రి సబితారెడ్డి స్పందించి పన్నులు తగ్గిస్తామని, అప్పటివరకు ఎవరూ పన్నులు చెల్లించొద్దని ఆదేశాలు కూడా జారీచేశారని ఆయన గుర్తుచేశారు. అధికారులు మాత్రం నల్లా, డ్రైనేజీ కనెక్షన్లు నిలిపివేస్తామని చెబుతూ ప్రజల నుంచి అధిక పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. మంత్రి ఆదేశాలను సైతం అధికారులు పాటించకపోవడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పన్నుల విషయంలో శాశ్వత పరిష్కారం చూపాలని.. లేకపోతే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు చల్లా బాల్‌రెడ్డి, ఎరుకల వెంకటేష్‌గౌడ్, నిమ్మల వెంకటేష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, ధరావత్ స్వామినాయక్, సురేష్, నక్కల బాలకృష్ణగౌడ్, సంధ్య, కీసర యాదిరెడ్డి, సిద్దుచారి, పరశురాం, ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ పీఆర్ఓకు అవార్డు



మెల్విన్‌జోన్ అవార్డు అందుకుంటున్న పాషా

ఆమనగల్లు: ఆమనగల్లు లయన్స్‌క్లబ్ పీఆర్ఓ పాషాకు ఇంటర్నేషనల్ లయన్స్‌క్లబ్ నుంచి మెల్విన్ జోన్ అవార్డు లభించింది. ఆమనగల్లు లయన్స్‌క్లబ్ గత కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. క్లబ్ చేపడుతున్న సేవలను విస్తృతంగా ప్రచారం చేయడంలో గత 15 ఏళ్లుగా క్లబ్ పీఆర్ఓగా పనిచేస్తున్న పాషా విశేషంగా కృషి చేస్తున్నారు.హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లో అబోడ్ హోటల్ ఆడిటోరియంలో సోమవారం లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ 320ఏ ఎంజెఎఫ్, పీఎంజేఎఫ్‌ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పీఆర్ఓ పాషాకు మెల్విన్‌జోన్ ఫెలో అవార్డును లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్ జీఎస్ హోరా అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్‌లు చెన్నకిషన్‌రెడ్డి, జూలూరి రఘు, జూలూరి రమేశ్ బాబు, నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి లయన్స్ కంటి ఆస్పత్రి చైర్మన్ డా.దామోదర్‌రెడ్డి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ సునీల్‌కుమార్, విద్యాసాగర్‌రెడ్డి, రాధాకృష్ణ, జాన్సన్, జయదేవ్, శ్రీనివాస్‌రావ్, లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ బావండ్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

పనికి తగిన వేతనం కల్పించండి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు



జీపుజాతలో మాట్లాడుతున్న రాజు

కడ్తాల్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను, రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రాంచందర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. జీపు జాత ప్రచారంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో వారు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్మికులక పనికి తగిన వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, జిల్లా నాయకులు గుమ్మడి, కురుమయ్య, శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్, కుమార్, ప్రజాసంఘాల నాయకులు శ్రీశైలం, కుమార్, అంజయ్య, యాదయ్య ఉన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించండి



సర్పంచ్ లక్ష్మీ నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శాలివాహన కులస్తులు

కడ్తాల్: గ్రామంలో శాలివాహన కులస్తులకు సమావేశాల నిర్వాహణకు ప్రత్యేకంగా భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని శాలివాహన కులస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డిని కలిసి వారు వినతిపత్రం అందజేశారు. అన్ని కుల సంఘాల మాదిరిగానే శాలివాహన కులస్తులకు కమ్యూనిటీ భవన నిర్మాణంకు స్థలం కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్థలాన్ని కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటాయని సర్పంచ్ వారికి హామీ ఇచ్చారు. అంతకుముందు సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ పంచాయతీ పాలకమండలి సమావేశంలో గ్రామంలోని సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు మల్లయ్య భిక్షపతి, నరేందర్‌రెడ్డి, మహేశ్, మహేశ్, ఖైరున్నిసాబేగం, సువర్ణ, వెంకటయ్యగౌడ్, ఎట్టమ్మ, శాలివాహన కులస్తులు శ్రీశైలం, నర్సింహ, చంద్రకళ, అలివేలు, భారతమ్మ, కార్యదర్శి జగన్ ఉన్నారు.